క్లుప్తంగా

ముగిసిన వీకేఆర్ ఫెస్ట్-2025



గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్, వీఎస్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల్లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వీకేఆర్ ఫెస్ట్-2025 బుధవారం ముగిసింది. ఈ ఫెస్ట్‌లో 1,700 మంది విద్యార్థులు పాల్గొని ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్నికల్ క్విజ్, బ్రేక్‌ది క్వైర్, క్రాక్‌ది కోడ్, మ్యాసివ్ స్టేట్‌మెంట్ ఆఫ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్, క్విక్ ఆఫ్, ఫోటోగ్రఫీ, యూఐ ఫోర్జ్ వంటి కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను ప్రదర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు తెలిపారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ కల్యాణ్‌కుమార్, ఫెస్ట్ కన్వీనర్ కె. దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నైపుణ్య పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



గుడివాడ టౌన్: ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి 15వ సీఎల్‌బీ సైన్స్ టాలెంట్ పరీక్షల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు సాధించారని త్రివేణి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎస్. శివశంకర్ తెలిపారు. బుధవారం విజేతలైన విద్యార్థులను పాఠశాల్లో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు కె. అస్మిక రాష్ట్ర స్థాయి 3వ, ఎస్. సిరివర్ధన 9వ, జె. మణీష్ శ్రీనివాస్ 9వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రొఫెసర్ కోదండరామ్ బహుమతి ప్రదానం చేశారని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు



గుడివాడ టౌన్: ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి తన తండ్రి ఆజ్ఞను నెరవేర్చే నేపథ్యంలో సిలువ మరణానికి ముందు 40 దినాలు ఉపవాసముండి తాను మృత్యువును జయించి తన తండ్రి నామాన్ని ఘనపర్చడానికి ప్రార్థనలు చేశారనేది బైబిల్ తెలుపుతుంది. దీనిని ఆచరిస్తూ క్రైస్తవులు భస్మ నుంచి 40 ఉపవాస దీక్షలు చేస్తుంటారు. అందులో భాగంగా బుధవారం స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కర్మెల్ ఆర్‌సీఎం చర్చిలో క్రైస్తవులు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ గుజ్జుల మైఖేల్ మాట్లాడుతూ ఈ దీక్షలు చేసేవారునిబంధనలు పాటిస్తూ అటు దేవునికి ఇటు సమాజానికి ఆదర్శంగా ఉండేలా ప్రవర్తించాలన్నారు.

ఇంటర్ పరీక్షలకు ముగ్గురు గైర్హాజరు

మొవ్వ: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. సిట్టింగ్ స్క్వాడ్ టీవీఎస్ఎన్ శ్రీనివాస్ బృందం, ఫ్లయింగ్ స్క్వాడ్‌గా శ్రీనివాసరావు, ఎస్.సుభాషిణి వ్యవహరించారు. ఈ పరీక్షకు 142 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరుతో 139 మంది పరీక్షలు రాశారని సీఎస్ సుధాకర్, డీఓ గంగాధర్ తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

పామర్రు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పరీక్షల చీఫ్ వెంకటేశ్వరరావు తెలిపారు. పరీక్షలకు 205 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 195 మంది మాత్రమే హాజరయ్యారని తెలిపారు.

వైభవంగా శాంతి కల్యాణం



ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల శాంతి కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. స్వామి జన్మనక్షత్రమైన కృత్తికా నక్షత్రం సందర్భంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణలోని వేదికపై ఉంచి కల్యాణ తంతు జరిపారు. పలువురు భక్తులు ఈ కల్యాణంలో పాల్గొని స్వామి, అమ్మవార్లకు పూజలు చేశారు. ఆలయ సహాయ కమిషనర్ గంగాశ్రీదేవి పర్యవేక్షణ చేశారు.

తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు



తాగునీటి కోసం ఇటీవల నిరసన చేపట్టిన ప్రజలు

గుడ్లవల్లేరు: మండలంలోని కూరాడ లాకుదిగువ, బాలాజీనగర్‌లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం మహిళలు నిరసనలు చేస్తున్నారు. 20 రోజులుగా తమకు తాగునీరు అందించటం లేదని ఇటీవల మహిళలు బాలాజీనగర్‌లో ఆందోళన కూడా చేపట్టారు. అయినా పట్టించుకున్న నాథుడే లేడు. గతంలో గుడ్లవల్లేరు-ముదినేపల్లి ప్రధాన రహదారిపై స్థానిక మహిళలు తాగునీటి కోసం పలుమార్లు రాస్తారోకోలు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీరే వరకు లాకుదిగువ, బాలాజీనగర్‌కు ట్యాంకర్లతో నీటిని పంపాలని కోరుతున్నారు. లాకుదిగువ, బాలాజీనగర్‌కు తాగునీటి పైపులైన్ల ద్వారా పంపుతున్నా రెండు కిలోమీటర్ల దూరం ఉండటం వలన నీరు అందటం లేదు. స్థానికంగా కొత్తగా మంచినీటి పథకాన్ని తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని స్థానికుల కల. ఆ కలను పాలకులు నెరవేర్చక పోవటంతో తరచూ తాగునీటి కష్టాలు వస్తున్నాయి. వెంటనే తమ ప్రాంతంలో మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ప్రస్తుతం తాగునీటి సమస్యను తీర్చామని ఎంపీడీఓ విజయసారథి తెలిపారు. మోటారు చెడిపోతే కొత్తది ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం మంచినీటి పథకం మంజూరుకు అవకాశం లేదన్నారు. అది మంజూరయ్యేంత వరకు బాలాజీనగర్, లాకుదిగువ ప్రాంతంలో బోర్లను ఏర్పాటు చేసి వేసవిలో తాగునీటి కొరత లేకుండా చేస్తామని తెలిపారు.

మంచినీటి పథకాన్ని నిర్మించాలి



బాలాజీనగర్, లాకుదిగువలో మంచినీటి పథకాన్ని నిర్మించాలి. లేకపోతే వేసవిలో తాగునీటి కోసం మహిళలు ఇబ్బందులు పడతారు. ఇప్పటికే నిలిచిన మంచినీటి సరఫరాకు సంబంధించి మరమ్మతులు చేయించి వదిలారు. వేసవిలో ఇలాగే అస్తమానం తాగునీటి ఇబ్బందులు వస్తే ఎలా?

– పిడుగు దేవసహాయం, సీపీఎం మండల నాయకుడు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



కూరాడలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు దృష్టి సారించాలి. లేకపోతే వేసవిలో బాలాజీనగర్, లాకుదిగువన తాగునీరు అందక సమస్య జటిలమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు దీర్ఘకాలికంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలి. మళ్లీ ఆ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.

– కోటప్రోలు నాగు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజల ప్రాణాలతో చెలగాటం

అనుమతులు లేకుండా జెయింట్ వీల్ ఏర్పాటు



కలిదిండి మండలం మూలలంకలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన జెయింట్ వీల్

కైకలూరు: ఉత్సవాలు, తిరునాళ్లలో నిర్వహించే ఎగ్జిబిషన్ నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిర్వాహకులు ఎగ్జిబిషన్‌కు అనుమతులు తీసుకోవడంతోపాటు జెయింట్ వీల్, డ్రాగన్, బ్రేక్ డ్యాన్స్, కొలంబస్, ట్రెయిన్, జంపింగ్ వంటివి ఏర్పాటు చేసేందుకు కచ్చితంగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సమర్పించాలి. అయితే ఎగ్జిబిషన్ ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాల్సిన పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిర్వాహకులు నిబంధనలు మీరి ప్రజల ప్రాణాలను ప్రమాదాల బారిన పడేస్తున్నారు. కలిదిండి మండలం మూలలంకలో పెద్దింట్లమ్మ 56వ వార్షిక మహోత్సవంలో భాగంగా తాడేపల్లిగూడెంకు చెందిన న్యూ స్టార్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఇక్కడ జెయింట్ వీల్, డ్రాగన్, బ్రేక్ డ్యాన్స్, కొలంబస్, ట్రెయిన్, జంపింగ్ వంటివి ఏర్పాటు చేశారు. అయితే అధికారుల అనుమతి తీసుకోకుండా వీరు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. అనుమతులు లేకుండా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు సమర్పించకుండా ఇలా వీరు ఎగ్జిబిషన్ నిర్వహించడంతో ఉత్సవాలకు వచ్చే ప్రజలు ప్రమాదాల బారిన పడే అవకాశముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎగ్జిబిషన్ ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నారు.

అనుమతులు ఇవ్వలేదు

అగ్నిమాపకశాఖ నుంచి మూలలంకలో నిర్వహిస్తున్న న్యూ స్టార్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌కు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. జాయింట్ వీల్ అత్యంత ఎత్తులో ఉంటుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నిర్వాహకులను కార్యాలయానికి రావాలని ఆదేశించాం.

– క్రాంతికుమార్, అగ్నిమాపకశాఖ అధికారి, కైకలూరు

నేడు మద్యం దుకాణం లాటరీ

కైకలూరు: కల్లుగీత కులాల మద్యం దుకాణం నిమిత్తం ఏలూరు కలెక్టరేట్ గోదావరి మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమక్షంలో గురువారం ఉదయం తొమ్మిది గంటలకు లాటరీ తీస్తారని కైకలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ సీఐ ఎస్‌కే.రమేష్ బుధవారం తెలిపారు. కైకలూరు నియోజకవర్గంలో మండవల్లి మండలానికి సంబంధించి 2024-2026 ఏడాదికి గాను మొత్తం 12 మంది కల్లుగీత కులాలకు చెందిన వ్యక్తులు దరఖాస్తులు చేశారని పేర్కొన్నారు. వీరందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

పాఠశాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దు



కైకలూరు: పాఠశాల విద్యార్థులకు ప్రమాదకరంగా మారే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణాన్ని విరమించుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఎంఈఓ-2 వి.శ్రీనివాసరావు కోరారు. వెలంపేట ఎంపీయూపీ స్కూల్‌ను ఆయన బుధవారం సందర్శించారు. ఎఫ్‌ఏ-4 పరీక్షల నిర్వహణ, రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పరిశీలించారు. పాఠశాల ప్రహరీ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మిస్తే ఏర్పడే అనర్థాలను ఉపాధ్యాయులు వివరించారు. దీంతో ఆయన విద్యుత్‌శాఖ ఏఈతో ఫోన్‌లో మాట్లాడారు.

ఎండోమెంట్ చెరువుకు వేలం పాట



పామర్రులో దుకాణాలకు వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

ఉరుటూరు(పామర్రు): దేవదాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉరుటూరు గ్రామంలోని సీతారామస్వామి ఆలయానికి చెందిన చెరువుకు బుధవారం కౌలు వేలం పాట నిర్వహించారు. గుడివాడ డివిజన్ తనిఖీ అధికారి సుధాకర్ సమక్షంలో ఆలయానికి చెందిన 8.63 ఎకరాల చెరువులకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో కురుమద్దాలి గ్రామానికి చెందిన వేమూరి శ్రీకాంత్ పాల్గొని హెచ్చు పాట ఒక్క సంవత్సరానికి రూ.2.52 లక్షలకు దక్కించుకున్నారు. దీని కాల పరిమితి మూడేళ్ల ఉంటుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా పామర్రులోని బొమ్మారెడ్డి పెద బుల్లియ్య సత్రంలోని దుకాణానికి నిర్వహించిన వేలం పాటలో షాపు నంబరు 18/3ను కొండపల్లి శ్రీలక్ష్మి రూ.23వేలకు హెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. కాల పరిమితి మూడేళ్లపాటు ఉంటుంది. 18/5 షాపు వేలంలో ఎవరూ పాల్గొనక పోవడంతో పాట వాయిదా వేశారు. కనుమూరులోని సోమేశ్వరస్వామి, వేణుగోపాల అండ్ వెంకటేశ్వరస్వామి ఆలయాలలోని హుండీలను లెక్కించగా సోమేశ్వరస్వామి ఆలయంలో రూ.10,820, వేణుగోపాల అండ్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో రూ.4,598లు హుండీ ఆదాయంగా లభించింది. కార్యక్రమంలో ఆలయాల మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు, సిబ్బంది కూసం ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ముదినేపల్లి రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన మహిళ కుటుంబానికి స్థానిక వైద్యుడు అంబుల మనోజ్ బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. దాకరం గ్రామానికి చెందిన కాటే రాజమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె పేద కుటుంబానికి చెందినది కావడంతో మనోజ్ కుమార్తె, వైద్య విద్యార్థిని వైష్ణవి తరపున రూ.5వేల సాయాన్ని రాజమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.

డ్రోన్ టెక్నాలజీతో ట్రాఫిక్ కంట్రోల్

కైకలూరు: ట్రాఫిక్ నియంత్రణ, గ్రామాల్లో గస్తీ విషయంలో పోలీసుశాఖ డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తోందని కైకలూరు టౌన్ ఎస్ఐ ఆర్.శ్రీనివాస్ తెలిపారు. కైకలూరు టౌన్, ఆచవరం, శ్యామలాంబపురం, వింజరం గ్రామాల్లో ప్రయోగాత్మకంగా డ్రోన్ వినియోగాన్ని బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కైకలూరు టౌన్ సీఐ పి.కృష్ణ సూచనలతో ట్రాఫిక్‌పై ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

తోట్లవల్లూరు: సమగ్ర శిక్ష కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమ్మె కాలపు ఒప్పందాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆ శాఖ సిబ్బంది బుధవారం నిరసనకు దిగారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. హెచ్‌ఆర్ పాలసీ అమలుకు కమిటీ ఏర్పాటు, మినిమమ్ ఆఫ్ టైం స్కేల్ అమలు, ఇతర ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు జాన్‌మోడీ, పోతురాజు, రాకేష్, హరిప్రసాద్, నాగబాబు, ప్రభోద, ప్రసాద్, నిరుపమ పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మకు ప్రత్యేక పూజలు



కొల్లేటికోట పెద్దింట్లమ్మ తల్లి

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతర బుధవారానికి ఐదో రోజుకు చేరుకుంది. అమ్మకు అర్చన, ధూపసేవ, బాలభోగం, ఉచిత ప్రసాద వితరణ జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు పేటేటి పరమేశ్వరశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి వస్త్ర, పుష్పాలంకరణ, ఉచిత ప్రసాదానికి దాతగా కొళ్ళపర్రు గ్రామానికి చెందిన కనుమూరి రంగరాజు దంపతులు వ్యవహరించారు. ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాసు మాట్లాడుతూ ఈ నెల 10న జలదుర్గాగోకర్ణేశ్వరస్వామి కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

నేడు గుడ్లవల్లేరు ఫార్మసీలో జాతీయ సదస్సు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల్లో అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెషనల్ వారి అనుసంధానంతో జాతీయ సదస్సును గురువారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను బుధవారం ఆ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సదస్సు గ్లోబల్ సినారియో అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ ఆఫ్ డ్రగ్ డిజైన్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అనే అంశంపై నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఏపీపీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ రాజీవ్ దహియా, గౌరవ అతిథిగా ఏపీపీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.వి.సురేష్, రిసోర్స్ పర్సన్‌గా నలంద ప్రిన్సిపాల్ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ కేఎస్‌వీ రావు వ్యవహరించనున్నారని పేర్కొన్నారు. బ్రోచర్ల ఆవిష్కరణలో విభాగాధిపతులు డాక్టర్ షేక్ అమీనాబి, డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్ టి.బాలకష్ణ, బి.సత్య శ్రీ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో గుడ్లవల్లేరు లయన్స్ ముందంజ

గుడ్లవల్లేరు: జిల్లాలోని లయన్స్ క్లబ్బుల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నారని జిల్లా లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి అన్నారు. గుడ్లవల్లేరులో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న శేషగిరి దంపతులను స్థానిక లయన్స్ సేవాభవన్‌లో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా 12మంది గుడ్లవల్లేరు ఐటీఐ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.4వేల చొప్పున రూ.48వేల స్కాలర్ షిప్‌ను పోలవరపు జగదీశ్వరరావు తండ్రి వెంకటరత్నం జ్ఞాపకార్థం అందించారు. రెండు కుట్టు మిషన్‌లను నెహ్రూ పశువుల సంత, గ్రామాభివృద్ధి సంఘం వారు పేద మహిళలకు అందించారు. డాక్టర్ యర్రం రెడ్డి గాంధీ ఆర్థిక సాయంతో ఇద్దరు చిరు వ్యాపారులకు గొడుగులను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా ప్రతినిధులు కొనరాజు బాపయ్యచౌదరి, పొట్లూరి రవికుమార్, వై.పి.సి.ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం



విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పమిడిముక్కల: విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. తాడంకి జెడ్పీ ఉన్నత పాఠశాల్లో బుధవారం అడుసుమిల్లి గోపాల కృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉపకారవేతనాలను ఎమ్మెల్యే కుమార్‌రాజా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్షిక ఉపకార వేతనాలను అందించిన సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావును అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.శివనాథ్ మాట్లాడుతూ ఈ ఏడాది 772 మంది విద్యార్థులకు రూ.66 లక్షలు ఉపకార వేతనాలు సిద్ధార్థ వారు అందించారని తెలిపారు. ఒకటో తరగతి నుంచి పీజీ, ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ వరకు విద్యార్థులకు ఏటా ఉపకార వేతనాలు ఇస్తున్నామని ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ వెల్లడించారు. జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి.వినయ్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే బుచ్చిరెడ్డి, ఎస్.వసంతరావు పాల్గొన్నారు.

మూడోరోజుకు చేరుకున్న గంగానమ్మ జాతర



గంగానమ్మ అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

పామర్రు: 'అమ్మా.. గంగానమ్మ.. మా కోర్కెలు తీర్చమ్మా..' అంటూ భక్తులు వేడుకున్నారు. పామర్రులోని గంగానమ్మ ఆలయంలో ప్రారంభమైన జాతర బుధవారానికి మూడో రోజుకు చేరుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అమ్మవారి ఘటం కుండ, పోతురాజుగడలను ఇంటింటికీ తిరిగి భక్తుల ఇచ్చిన మొక్కులను స్వీకరించారు. బాపూజీపేట, గౌడపేట రామాలయం వీధి, తోట తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఘటం కుండలో భక్తులు నివేదనలు సమర్పించి, పోతురాజు గడకు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొమ్మారెడ్డి వెంకటరామిరెడ్డి, సభ్యులు నందిపాటి బాలసుబ్రమణ్యేశ్వరరెడ్డి, బాలవెంకటేశ్వరెడ్డి, రాజేష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఓంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మినుము తీతలకు వలస కూలీలు



కౌతవరంలో వందలాదిగా దిగిన వలస కూలీలు



గుడ్లవల్లేరులో వ్యానుపై ఉన్న హార్వెస్టర్

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో మినుము తీతలు ఊపందుకోవటంతో వలస కూలీలు తరలి వచ్చారు. హార్వెస్టర్లు కూడా దిగుమతి అవుతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు ఒడిశా నుంచి వలస కూలీలు కూడా మండలానికి వస్తున్నారు. అలాగే కూలీల కొరత ఉన్న చోట్లకు హార్వెస్టర్లు దిగి రయ్ రయ్‌మంటూ మినుము నూర్పిళ్లు చేస్తున్నాయి.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



చిత్రలేఖనం పోటీలు నిర్వహించిన ఎస్ఐ శ్రీనివాసు

నందివాడ: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నందివాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఎస్ఐ శ్రీనివాసు ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా సాధికారత, హక్కులు, సమానత్వం తదితర విషయాలపై తమ అభిప్రాయాలను వ్యాస రూపంలో వ్యక్తపరిచారు. ఈ పోటీల్లో విజేతలకు ఈ నెల 8వ తేదీన పోలీస్ అధికారులు బహుమతులు అందజేస్తారని ఎస్ఐ తెలిపారు.

ఘనంగా ఈసీసీఈ డే



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ భానుశ్రీ

పామర్రు: ఎర్లీ చైల్డ్ హుడ్‌కేర్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ) దినోత్సవాన్ని స్థానిక సాయినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సీడీపీఓ వీ భానుశ్రీ హాజరై మాట్లాడారు. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారినీ అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీలో చదువు పూర్తయిన వారికి సర్టిఫికెట్‌లను ఇచ్చి ప్రాథమిక పాఠశాల్లో చేర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యశ్రీ, ఏఎన్‌ఎం విజయభాను, ఎంఎల్‌పీహెచ్ స్టీవెన్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముగిసిన వీకేఆర్ ఫెస్ట్-2025



గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల్లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వీకేఆర్ ఫెస్ట్-2025 బుధవారం ముగిసింది. ఈ ఫెస్ట్‌లో 1,700 మంది విద్యార్థులు పాల్గొని ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్నికల్ క్విజ్, బ్రేక్‌ది క్వైర్, క్రాక్‌ది కోడ్, మ్యాసివ్ స్టేట్ మెంట్ ఆఫ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్, క్విక్ ఆఫ్, ఫోటోగ్రఫీ, యూఐ ఫోర్జ్ వంటి కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను ప్రదర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు తెలిపారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ కల్యాణ్‌కుమార్, ఫెస్ట్ కన్వీనర్ కె. దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నైపుణ్య పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



గుడివాడ టౌన్: ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 15వ సీఎల్‌బీ సైన్స్ టాలెంట్ పరీక్షల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు సాధించారని త్రివేణి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎస్. శివశంకర్ తెలిపారు. బుధవారం విజేతలైన విద్యార్థులను పాఠశాల్లో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు కె. అస్మిక రాష్ట్ర స్థాయి 3వ, ఎస్.సిరివధన 9వ, జె. మణీష్ శ్రీనివాస్ 9వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రొఫెసర్ కోదండరామ్ బహుమతి ప్రదానం చేశారని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు



గుడివాడ టౌన్: ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి తన తండ్రి ఆజ్ఞను నెరవేర్చే నేపథ్యంలో సిలువ మరణానికి ముందు 40 దినాలు ఉపవాసముండి తాను మృత్యువును జయించి తన తండ్రి నామాన్ని ఘనపర్చడానికి ప్రార్థనలు చేశారనేది బైబిల్ తెలుపుతుంది. దీనిని ఆచరిస్తూ క్రైస్తవులు భస్మ నుంచి 40 ఉపవాస దీక్షలు చేస్తుంటారు. అందులో భాగంగా బుధవారం స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కర్మెల్ ఆర్‌సీఎం చర్చిలో క్రైస్తవులు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ గుజ్జుల మైఖెల్ మాట్లాడుతూ ఈ దీక్షలు చేసేవారునిబంధనలు పాటిస్తూ అటు దేవునికి ఇటు సమాజానికి ఆదర్శంగా ఉండేలా ప్రవర్తించాలన్నారు.

ఇంటర్ పరీక్షలకు ముగ్గురు గైర్హాజరు

మొవ్వ: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. సిట్టింగ్ స్క్వాడ్ టీవీఎస్ఎన్ శ్రీనివాస్ బృందం, ఫ్లయింగ్ స్క్వాడ్‌గా శ్రీనివాసరావు, ఎస్.సుభాషిణి వ్యవహరించారు. ఈ పరీక్షకు 142 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరుతో 139 మంది పరీక్షలు రాశారని సీఎస్ సుధాకర్, డీఓ గంగాధర్ తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

పామర్రు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పరీక్షల చీఫ్ వెంకటేశ్వరరావు తెలిపారు. పరీక్షలకు 205 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 195 మంది మాత్రమే హాజరయ్యారని తెలిపారు.

వైభవంగా శాంతి కల్యాణం



ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల శాంతి కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. స్వామి జన్మనక్షత్రమైన కృత్తికా నక్షత్రం సందర్భంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటీ వీరభద్రశర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణలోని వేదికపై ఉంచి కల్యాణతంతు జరిపారు. ఆలయ సహాయ కమిషనర్ గంగా శ్రీదేవి పర్యవేక్షణ చేశారు.

డ్రోన్ టెక్నాలజీతో ట్రాఫిక్ కంట్రోల్

కైకలూరు: ట్రాఫిక్ నియంత్రణ, గ్రామాల్లో గస్తీ విషయంలో పోలీసుశాఖ డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తోందని కైకలూరు టౌన్ ఎస్ఐ ఆర్. శ్రీనివాస్ తెలిపారు. కైకలూరు టౌన్, ఆచవరం, శ్యామలాంబపురం, వింజరం గ్రామాల్లో ప్రయోగాత్మకంగా డ్రోన్ వినియోగాన్ని బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కైకలూరు టౌన్ సీఐ పి.కృష్ణ సూచనలతో ట్రాఫిక్‌పై ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించాలని తెలిపారు.

తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు



తాగునీటి కోసం ఇటీవల నిరసన చేపట్టిన ప్రజలు

గుడ్లవల్లేరు: మండలంలోని కూరాడ లాకుడిగువ, బాలాజీనగర్‌లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం మహిళలు నిరసనలు చేస్తున్నారు. 20 రోజులుగా తమకు తాగునీరు అందించటం లేదని ఇటీవల మహిళలు బాలాజీనగర్‌లో ఆందోళన కూడా చేపట్టారు. అయినా పట్టించుకున్న నాథుడే లేడు. గతంలో గుడ్లవల్లేరు–ముదినేపల్లి ప్రధాన రహదారిపై స్థానిక మహిళలు తాగునీటి కోసం పలుమార్లు రాస్తారోకోలు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీరే వరకు లాకుడిగువ, బాలాజీనగర్‌కు ట్యాంకర్లతో నీటిని పంపాలని కోరుతున్నారు. లాకుడిగువ, బాలాజీనగర్‌కు తాగునీటి పైపులైన్ల ద్వారా పంపుతున్నా రెండు కిలోమీటర్ల దూరం ఉండటం వలన నీరు అందటం లేదు. స్థానికంగా కొత్తగా మంచినీటి పథకాన్ని తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని స్థానికుల కల. ఆ కలను పాలకులు నెరవేర్చక పోవటంతో తరచూ తాగునీటి కష్టాలు వస్తున్నాయి. వెంటనే తమ ప్రాంతంలో మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ప్రస్తుతం తాగునీటి సమస్యను తీర్చామని ఎంపీడీఓ విజయసారథి తెలిపారు. మోటారు చెడిపోతే కొత్తది ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం మంచినీటి పథకం మంజూరుకు అవకాశం లేదన్నారు. అది మంజూరయ్యేంత వరకు బాలాజీనగర్, లాకుడిగువ ప్రాంతంలో బోర్లను ఏర్పాటు చేసి వేసవిలో తాగునీటి కొరత లేకుండా చేస్తామని తెలిపారు.

మంచినీటి పథకాన్ని నిర్మించాలి



బాలాజీనగర్, లాకుడిగువలో మంచినీటి పథకాన్ని నిర్మించాలి. లేకపోతే వేసవిలో తాగునీటి కోసం మహిళలు ఇబ్బందులు పడతారు. ఇప్పటికే నిలిచిన మంచినీటి సరఫరాకు సంబంధించి మరమ్మతులు చేయించి వదిలారు. వేసవిలో ఇలాగే అస్తమానం తాగునీటి ఇబ్బందులు వస్తే ఎలా?

– పిడుగు దేవసహాయం, సీపీఎం మండల నాయకుడు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



కూరాడలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు దృష్టి సారించాలి. లేకపోతే వేసవిలో బాలాజీనగర్, లాకుడిగువన తాగునీరు అందక సమస్య జఠిలమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు దీర్ఘకాలికంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలి. మళ్లీ ఆ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.

– కోటప్రోలు నాగు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

విద్యతోనే అభివృద్ధి సాధ్యం



విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పమిడిముక్కల: విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. తాడంకి జెడ్పీ ఉన్నత పాఠశాల్లో బుధవారం అడుసుమిల్లి గోపాల కృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉపకారవేతనాలను ఎమ్మెల్యే కుమార్‌రాజా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్షిక ఉపకార వేతనాలను అందించిన సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావును అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.శివనాథ్ మాట్లాడుతూ ఈ ఏడాది 772 మంది విద్యార్థులకు రూ.66 లక్షలు ఉపకార వేతనాలు సిద్ధార్థ వారు అందించారని తెలిపారు. ఒకటో తరగతి నుంచి పీజీ, ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ వరకు విద్యార్థులకు ఏటా ఉపకార వేతనాలు ఇస్తున్నామని ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ వెల్లడించారు. జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి.వినయ్‌కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే బుచ్చిరెడ్డి, ఎస్.వసంతరావు పాల్గొన్నారు.

మూడోరోజుకు చేరుకున్న గంగానమ్మ జాతర



గంగానమ్మ అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

పామర్రు: 'అమ్మా.. గంగానమ్మ.. మా కోర్కెలు తీర్చమ్మా..' అంటూ భక్తులు వేడుకున్నారు. పామర్రులోని గంగానమ్మ ఆలయంలో ప్రారంభమైన జాతర బుధవారానికి మూడో రోజుకు చేరుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అమ్మవారి ఘటం కుండ, పోతురాజుగడలను ఇంటింటికీ తిరిగి భక్తుల ఇచ్చిన మొక్కులను స్వీకరించారు. బాపూజీపేట, గొడపేట రామాలయం వీధి, తోట తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఘటం కుండలో భక్తులు నివేదనలు సమర్పించి, పోతురాజు గడకు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొమ్మారెడ్డి వెంకటరామిరెడ్డి, సభ్యులు నందిపాటి బాలసుబ్రమణ్యేశ్వరరెడ్డి, బాలవెంకటేశ్వరెడ్డి, రాజేష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఓంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మినుము తీతలకు వలస కూలీలు



కౌతవరంలో వందలాదిగా దిగిన వలస కూలీలు



గుడ్లవల్లేరులో వ్యానుపై ఉన్న హార్వెస్టర్

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో మినుము తీతలు ఊపందుకోవటంతో వలస కూలీలు తరలి వచ్చారు. హార్వెస్టర్లు కూడా దిగుమతి అవుతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు ఒడిశా నుంచి వలస కూలీలు కూడా మండలానికి వస్తున్నారు. అలాగే కూలీల కొరత ఉన్న చోట్లకు హార్వెస్టర్లు దిగి రయ్ రయ్‌మంటూ మినుము నూర్పిళ్లు చేస్తున్నాయి.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



చిత్రలేఖనం పోటీలు నిర్వహించిన ఎస్ఐ శ్రీనివాసు

నందివాడ: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నందివాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఎస్ఐ శ్రీనివాసు ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా సాధికారత, హక్కులు, సమానత్వం తదితర విషయాలపై తమ అభిప్రాయాలను వ్యాస రూపంలో వ్యక్తపరిచారు. ఈ పోటీల్లో విజేతలకు ఈ నెల 8వ తేదీన పోలీస్ అధికారులు బహుమతులు అందజేస్తారని ఎస్ఐ తెలిపారు.

ఘనంగా ఈసీసీఈ డే



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ భానుశ్రీ

పామర్రు: ఎర్లీ చైల్డ్ హుడ్‌కేర్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ) దినోత్సవాన్ని స్థానిక సాయినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సీడీపీఓ వీ భానుశ్రీ హాజరై మాట్లాడారు. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారినీ అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీలో చదువు పూర్తయిన వారికి సర్టిఫికెట్‌లను ఇచ్చి ప్రాథమిక పాఠశాల్లో చేర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యశ్రీ, ఏఎన్ఎం విజయభాను, ఎంఎల్‌పీహెచ్ స్టీవెన్ పాల్గొన్నారు.

ఎండోమెంట్ చెరువుకు వేలం పాట



పామర్రులో దుకాణాలకు వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

ఉరుటూరు(పామర్రు): దేవదాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉరుటూరు గ్రామంలోని సీతారామస్వామి ఆలయానికి చెందిన చెరువుకు బుధవారం కౌలు వేలం పాట నిర్వహించారు. గుడివాడ డివిజన్ తనిఖీ అధికారి సుధాకర్ సమక్షంలో ఆలయానికి చెందిన 8.63 ఎకరాల చెరువులకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో కురుమద్దాలి గ్రామానికి చెందిన వేమూరి శ్రీకాంత్ పాల్గొని హెచ్చు పాట ఒక్క సంవత్సరానికి రూ.2.52 లక్షలకు దక్కించుకున్నారు. దీని కాల పరిమితి మూడేళ్ల ఉంటుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా పామర్రులోని బొమ్మారెడ్డి పెద బుల్లియ్య సత్రంలోని దుకాణానికి నిర్వహించిన వేలం పాటలో షాపు నంబరు 18/3ను కొండపల్లి శ్రీలక్ష్మి రూ.23వేలకు పెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. కాల పరిమితి మూడేళ్లపాటు ఉంటుంది. 18/5 షాపు వేలంలో ఎవరూ పాల్గొనక పోవడంతో పాట వాయిదా వేశారు. కనుమూరులోని సోమేశ్వరస్వామి, వేణుగోపాల అండ్ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లోని హుండీలను లెక్కించగా సోమేశ్వరస్వామి ఆలయంలో రూ.10,820, వేణుగోపాల అండ్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో రూ.4,598లు హుండీ ఆదాయంగా లభించింది. కార్యక్రమంలో ఆలయాల మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు, సిబ్బంది కూసం ప్రభాకరరావు పాల్గొన్నారు.

నేడు మద్యం దుకాణం లాటరీ

కైకలూరు: కల్లుగీత కులాల మద్యం దుకాణం నిమిత్తం ఏలూరు కలెక్టరేట్ గోదావరి మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమక్షంలో గురువారం ఉదయం తొమ్మిది గంటలకు లాటరీ తీస్తారని కైకలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ సీఐ ఎస్‌కే.రమేష్ బుధవారం తెలిపారు. కైకలూరు నియోజకవర్గంలో మండవల్లి మండలానికి సంబంధించి 2024-2026 ఏడాదికి గాను మొత్తం 12 మంది కల్లుగీత కులాలకు చెందిన వ్యక్తులు దరఖాస్తులు చేశారని పేర్కొన్నారు. వీరందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

పాఠశాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దు



కైకలూరు: పాఠశాల విద్యార్థులకు ప్రమాదకరంగా మారే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణాన్ని విరమించుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఎంఈఓ-2 వి.శ్రీనివాసరావు కోరారు. వెలంపేట ఎంపీయూపీ స్కూల్‌ను ఆయన బుధవారం సందర్శించారు. ఎఫ్ఏ-4 పరీక్షల నిర్వహణ, రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పరిశీలించారు. పాఠశాల ప్రహరీ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మిస్తే ఏర్పడే అనర్థాలను ఉపాధ్యాయులు వివరించారు. దీంతో ఆయన విద్యుత్‌శాఖ ఏఈతో ఫోన్‌లో మాట్లాడారు.

సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

తోట్లవల్లూరు: సమగ్ర శిక్ష కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమ్మె కాలపు ఒప్పందాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆ శాఖ సిబ్బంది బుధవారం నిరసనకు దిగారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. హెచ్‌ఆర్ పాలసీ అమలుకు కమిటీ ఏర్పాటు, మినిమమ్ ఆఫ్ టైం స్కేల్ అమలు, ఇతర ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు జాన్‌మోజీ, పోతురాజు, రాకేష్, హరిప్రసాద్, నాగబాబు, ప్రభోద, ప్రసాద్, నిరుపమ పాల్గొన్నారు.

నేడు గుడ్లవల్లేరు ఫార్మసీలో జాతీయ సదస్సు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వీకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల్లో అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెషనల్ వారి అనుసంధానంతో జాతీయ సదస్సును గురువారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను బుధవారం ఆ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సదస్సు గ్లోబల్ సినారియో అండ్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ ఆఫ్ డ్రగ్ డిజైన్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అనే అంశంపై నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఏపీపీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ రాజీవ్ దహియా, గౌరవ అతిథిగా ఏపీపీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.వి.సురేష్, రిసోర్స్ పర్సన్‌గా నలంద ప్రిన్సిపాల్ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ కేఎస్‌వీ రావు వ్యవహరించనున్నారని పేర్కొన్నారు. బ్రోచర్ల ఆవిష్కరణలో విభాగాధిపతులు డాక్టర్ షేక్ అమీనాబి, డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్ టి.బాలకృష్ణ, బి.సత్య శ్రీ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ముదినేపల్లి రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన మహిళ కుటుంబానికి స్థానిక వైద్యుడు అంబుల మనోజ్ బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. దాకరం గ్రామానికి చెందిన కాటే రాజమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె పేద కుటుంబానికి చెందినది కావడంతో మనోజ్ కుమార్తె, వైద్య విద్యార్థిని వైష్ణవి తరపున రూ.5వేల సాయాన్ని రాజమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.

సేవా కార్యక్రమాల్లో గుడ్లవల్లేరు లయన్స్ ముందంజ

గుడ్లవల్లేరు: జిల్లాలోని లయన్స్ క్లబ్బుల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నారని జిల్లా లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి అన్నారు. గుడ్లవల్లేరులో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న శేషగిరి దంపతులను స్థానిక లయన్స్ సేవాభవన్‌లో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా 12మంది గుడ్లవల్లేరు ఐటీఐ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.4వేల చొప్పున రూ.48వేల స్కాలర్ షిప్‌ను పోలవరపు జగదీశ్వరరావు తండ్రి వెంకటరత్నం జ్ఞాపకార్థం అందించారు. రెండు కుట్టు మిషన్‌లను నెహ్రూ పశువుల సంత, గ్రామాభివృద్ధి సంఘం వారు పేద మహిళలకు అందించారు. డాక్టర్ యర్రం రెడ్డి గాంధీ ఆర్థిక సాయంతో ఇద్దరు చిరు వ్యాపారులకు గొడుగులను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా ప్రతినిధులు కొసరాజు బాపయ్యచౌదరి, పొట్లూరి రవికుమార్, వై.పి.సి.ప్రసాద్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ముదినేపల్లి రూరల్: మినుము సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ వేణుమాధవ్ అన్నారు. మండలంలోని వణుదుర్రు, వాడవల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా మినుము పైరును పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ రబీ సీజన్లో ప్రారంభంలో ఆశాజనకంగా ఉన్న మినుము పైరు తలమాడు తెగులు కారణంగా దిగుబడుల తగ్గుదలకు కారణమైనట్లు తెలిపారు. ఈ తెగులును నివారించేందుకు యాజమాన్య పద్ధతులు ప్రారంభం నుంచి పాటించాలన్నారు. ప్రస్తుతం మినుము తీతలు ప్రారంభమైనందున తగిన జాగ్రత్తలు పాటించి నూర్పిడ్లు చేసుకోవాలని రైతులకు సూచించారు.

గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

తోట్లవల్లూరు: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తోట్లవల్లూరు జెడ్పీ పాఠశాలలో కిశోర బాలికలకు బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. తొమ్మిది, పదో తరగతి విద్యార్థినులకు గుడ్, బ్యాడ్ టచ్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించడంతో పాటు ర్యాలీ నిర్వహించారు. కిశోర బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తల్లిదండ్రులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కోకిలారాణి, పార్వతి, విజయకుమారి, భాగ్యం, సలోమి, నాగమల్లేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం

అనుమతులు లేకుండా జెయింట్ వీల్ ఏర్పాటు



కలిదిండి మండలం మూలలంకలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన జెయింట్ వీల్

కైకలూరు: ఉత్సవాలు, తిరునాళ్లలో నిర్వహించే ఎగ్జిబిషన్ నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిర్వాహకులు ఎగ్జిబిషన్‌కు అనుమతులు తీసుకోవడంతోపాటు జెయింట్ వీల్, డ్రాగన్, బ్రేక్ డ్యాన్స్, కొలంబస్, ట్రెయిన్, జంపింగ్ వంటివి ఏర్పాటు చేసేందుకు కచ్చితంగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సమర్పించాలి. అయితే ఎగ్జిబిషన్ ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాల్సిన పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిర్వాహకులు నిబంధనలు మీరి ప్రజల ప్రాణాలను ప్రమాదాల బారిన పడేస్తున్నారు. కలిదిండి మండలం మూలలంకలో పెద్దింట్లమ్మ 56వ వార్షిక మహోత్సవంలో భాగంగా తాడేపల్లిగూడెంకు చెందిన న్యూ స్టార్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఇక్కడ జెయింట్ వీల్, డ్రాగన్, బ్రేక్ డ్యాన్స్, కొలంబస్, ట్రెయిన్, జంపింగ్ వంటివి ఏర్పాటు చేశారు. అయితే అధికారుల అనుమతి తీసుకోకుండా వీరు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. అనుమతులు లేకుండా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు సమర్పించకుండా ఇలా వీరు ఎగ్జిబిషన్ నిర్వహించడంతో ఉత్సవాలకు వచ్చే ప్రజలు ప్రమాదాల బారిన పడే అవకాశముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎగ్జిబిషన్ ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నారు.

అనుమతులు ఇవ్వలేదు

అగ్నిమాపకశాఖ నుంచి మూలలంకలో నిర్వహిస్తున్న న్యూ స్టార్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌కు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. జాయింట్ వీల్ అత్యంత ఎత్తులో ఉంటుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నిర్వాహకులను కార్యాలయానికి రావాలని ఆదేశించాం.

– క్రాంతికుమార్, అగ్నిమాపకశాఖ అధికారి